# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 23-05-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **దేశంలోని ఈశాన్య ప్రాంతం అభివృద్ధిలో ముందంజలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.**
2. **ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రులు ప్రహ్లాద్ జోషి, రాజనాథ్ సింగ్‌లతో ఈరోజు సమావేశమైయ్యారు.**
3. **రాష్ట్రంలో జూన్ నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.**
4. **వేసవి నీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి నీటిని విడుదల చేశామని జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.**
5. **కానిస్టేబుల్ ఉద్యోగాల పరీక్ష హాల్ టికెట్లు ఈ సాయంత్రం నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని రాష్ట్ర పోలీస్ నియామక బోర్డు వెల్లడించింది.**

==========================

దేశంలోని ఈశాన్య ప్రాంతం అభివృద్ధిలో ముందంజలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈశాన్య ప్రాంతంలో పెట్టుబడులను కోసం ఢిల్లీలో ఏర్పాటు చేసిన "రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్"ను ప్రధానమంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈశాన్య ప్రాంతంలో మౌలిక సదుపాయాలు, రవాణా వ్యవస్థను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఒకప్పుడు ఈశాన్య ప్రాంతాన్ని కేవలం సరిహద్దు ప్రాంతం అని పిలిచేవారని, ప్రస్తుతం ఆ ప్రాంతం దేశాభివృద్ధిలో ముందుందని పేర్కొంటూ,

వాయిస్ 30 సెకన్లు

-------------------------

ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. దీనిలో భాగంగా ఈ రోజు కేంద్ర పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి సమావేశమైయ్యారు. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సౌరశక్తి ప్రాజెక్టులు, ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం అమలుపై ప్రహ్లాద్ జోషితో చర్చించారు. సమావేశం అనంతరం చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'

వేదికగా చర్చలు ఫలవంతంగా సాగాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని చెప్పారు. అనంతరం రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్‌తో సమావేశమైయ్యారు.

---------------------------

రాష్ట్రంలో జూన్ నెల నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిన్న నిర్వహించిన జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు పెట్టుబడి సహాయం వంటి పథకాలను అమలు చేసేందుకు చర్యలు చేపడున్నామని మంత్రి తెలుపుతూ,

వాయిస్ ..30 సెకన్లు

---------------------------

వేసవి కాలం దృష్ట్యా నీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి నీటిని విడుదల చేశామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. సాగర్ కుడి కాలువ కింద పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలోని 447 మంచినీటి చెరువులను నింపనున్నామని చెప్పారు. అన్ని శాఖల సమన్వయం ద్వారా ఈ నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. మూడు క్రాప్ హాలిడేల అనంతరం నాగార్జున్ సాగర్ ఆయకట్టుకు సాగునీరుతో పాటు, తాగునీటి అవసరాలను సైతం తీర్చేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టామని మంత్రి పేర్కొన్నారు.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్ మనసులోని మాట” కార్యక్రమం 122వ సంచిక ఈనెల 25వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. మన్ కీ బాత్ కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 117800 నెంబర్‌కు ఈ సాయంకాలం వరకు పంపవచ్చు.

---------------------------

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర-2025 పేరుతో నెలరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా శ్రీకాకుళంలో ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ప్రాముఖ్యతను గురించి ప్రజలకు వివరించారు. అనకాపల్లిలో యోగాంధ్ర కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా స్థాయిలో నిర్వహించే యోగా కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అనంతపురంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పలువురు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా యోగాసాధకులు మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ..

..వాయిస్...25 సెకన్లు

---------------------------

ఆపరేషన్ సిందూర్ విజయానికి మద్దతుగా, భారత సైనికుల పరాక్రమానికి దేశం గౌరవ వందనం తెలుపుతోంది. సాయుధ దళాలకు సంఘీభావంగా, ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. ఇందులో భాగంగా భారత్–పాక్ యుద్ధంలో ధైర్య సాహసాలను ప్రదర్శించిన లాన్స్ నాయక్ ఆల్బర్ట్ ఎక్కా గురించి ఈరోజు తెలుసుకుందాం.

వాయిస్ 35 సెకన్లు

---

కానిస్టేబుల్ ఉద్యోగాలకు వచ్చేనెల 1వ తేదీన తుదిరాత పరీక్ష నిర్వహించనున్నట్లు రాష్ట్ర పోలీస్ నియామక బోర్డు చైర్మన్ రాజీవ్ కుమార్ మీనా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతాయని అన్నారు. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు, తిరుపతిలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. హాల్ టికెట్లను ఈ సాయంత్రం ఐదు గంటల నుంచి సంబంధిత వెబ్సైట్ ంశ్రీజూతీఎ.ఖజూ.స్త్రశీజ.అఅలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

---

విశాఖ ఉక్కు కర్మాగారంలోని స్టీల్ మెల్టింగ్ స్టేషన్ - ఎస్ఎంఎస్ 2లో ఈ ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో కేబుల్స్, ఇతర యంత్ర పరికరాలు దగ్ధమైయ్యాయని దీంతో ఉత్పత్తికి అంతరాయం ఏర్పడిందని అధికారులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. మిషన్–2లో ఆయిల్ లీక్ అవ్వడంతో నిప్పురవ్వలు ఆయిల్పై పడి యంత్రాల నుంచి మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు. అయితే ప్రమాద సమయంలో కార్మికులు విధుల్లో లేరని ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని వెల్లడించారు.

---

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రానున్న ఐదేళ్లలో 4 వేల కోట్ల రూపాయలు ఆదాయం పొందేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జీరో వేస్ట్పై సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ ఇతివృత్తంతో విజయవాడలో ఏర్పాటుచేసిన రెండు రోజుల కార్యశాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో సర్కులర్ ఆర్థిక వ్యవస్థలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపడానికి కృషి చేయాలని కోరారు. వ్యర్థాల నిర్వహణలో రాష్ట్రం రూపొందించిన ప్రణాళికలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని హర్షం వ్యక్తం చేశారు.పునర్వినియోగ పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.

---

రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల మండలం కోపల్లె గ్రామంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించి పలు ప్రాజెక్టులను అభివృద్ధి చేయనున్నామని తెలిపారు.

======================